కాలం కాటుక పులుముకొంది. నక్షత్రాలు కళ్ళు తెరిచాయి. జైలుగేటు కిర్రుమంది. మాసిన మనిషి బైట పడ్డాడు.

లోకం నిద్రిస్తోంది. మౌనం రాజ్యం చేస్తోంది. చట్టాన్ని వ్యతిరేకించిన నేరస్థునిలా ఎక్కడో నాలుగురోడ్ల కూడలిలో గజ్జికుక్క కూనిరాగాలు.

రేయి సగం జరిగింది. సినిమాలో అఖరిసీను దొంగాడి మొదటి ఝాము. డబ్బుకు ఒళ్ళమ్ముకొన్న పాతిదాని కొంపలో యింటర్వెల్. సంసారియింట్లో అర్ధరాత్రి. పోలీసు ఠాణాలో పన్నెండు ఘంటలు.

ఆ నిశ్శబ్ద నిశీధిలో నక్షత్రాలక్రింద. నదిరోడ్డు మీద అనిరిగాడి అడుగులు వడివడిగా పడ్తున్నాయ్. మనిషి ఆవులించిన బెబ్బులి. పగకు బుసలుకొట్టిన నాగు. నడకలో హుందా. ముఖంలో క్రౌర్యం. కదనరంగానికి కదిలే వీరునిలా నడక. లేడిమీది కురికే పులిలా ఉత్సాహం గుండెల్లో రగులుకొనే అగ్నిజ్వాల-జ్వాల - అరని జ్వాల. రగిలిన పగ మెదలో బుసలు కొట్టింది. మోసపోయిన మనసు ప్రతిన పూనింది.

ఊరు దాటాడు. పొలిమేర దాటాడు. వడి వడిగా అడుగులు వేస్తున్నాడు అనిరిగాడు.

# పగ

డి.పి. స్వరూప్

గలగలపారే సెలయేటి సవ్వడి. వళన బొందలో నక్కల ఊళలు, ఈలతోట ఝుంకారం! అంతే - అంతే సవ్వడి ఆ చీకటి జీమూతంలాంటి సమయంలో.

కనుచూపు మేరలో కల్లపల్లి కళ్ళబడ్డది. మరొక మారు పగ బుసలుకొట్టింది. పట్టుదల హెచ్చింది. అనిరిగాడిమొగం రక్తవర్ణందాల్చింది పళ్లపటపట లాడాయి. కళ్ళుఎఱ్ఱబడ్డాయి.

కల్లపల్లి - కొత్రెడ్డి - కనకం! కసిగా పలికి పళ్ళుకొరికాడు అనిరిగాడు.

"రేయ్! కొత్రెడ్డీ-నీ కాలంతీరింది. నీ నూకలు చెల్లాయి. కాసుకో అనిరిగాడికాటు" మొల్లో కత్తి తీసి ఖస్సున తెగేసేడు. ఈలతోట్లో ఓ ఝూంకార మ్మొక్కని. మసకవెలుతుర్లో తళుక్కుమందికత్తి. కళ్ళకద్దుకొని మొల్లోదోపుకున్నాడు.

మనస్సు గతాన్ని తవ్వింది. కాలం వెనక్కి మళ్ళింది.

ఆరేళ్లక్రిందట ఇలాటిరాతిరే - సరిగ్గా ఇలాటి రాతిరే-ఈలతోటవెనుక గుడిముంగల గుడ్డివెలుతుర్లో కనకాన్ని...హుబ్బ! ... మళ్ళీ తలాలోచించలేదా దృశ్యాన్ని ... కొత్రెడ్డిని చూసినవాళ్ళెంతమంది. వారు గుసగుసల్లో చేసుకొన్న బాసలు తనకి - తన కానికి తాళికట్టిన మొగుడికి సవాలుకాదూ! సమాధానం చెప్పాల్సింది తనుకాదూ!

తనైతే అప్పుడే సమాధానం చెప్పబోయాడు. వద్దన్నది కనకం- "అడు చస్తే నీకేటొస్తది-నీకు లకు బేడీలుకాక."

"అయ్!" భూమే దద్దరిల్లింది అనిరిగాడి అరుపుకు. "ఏటన్నావు. అడుచస్తే నాకేటొస్తదా! బొను ఏటీ రాదు. అడుంటే వచ్చేదంతా నీకేగా,



అందుకే ఆపుసాధాలి. అది రగతం కళ్ళచూడాలి. "నెగళ్ళడ" చేతిలో కత్తి ఝళిపిస్తూ ముందుకు అడుగు వేయబోయాడు అసిరిగాడు. కాళ్ళు కద్దం వద్దది కనకం. కట్టలు తెగిన కోపం కాటేసింది కనకాన్ని. ఉస్సున దిగింది చేతిలోని బాకు గుండె ల్లోకి. విలవిల్లాడిందికనకం.-గిలగిలా కొట్టుకొని... ఏమో తరువాతే మయిందో అసిరిగాడు మాత్రం రక్తం త్రాగిన కత్తి చేతబుచ్చుకొని వేటకు బయల్దేరాడు కాంతెడ్డికోసం.

కొంపలో కాంతెడ్డి లేడు - పొలంలో కాంతెడ్డి లేడు - గుడి ముంగల లేడు - గుళ్లో లేడు. తిరిగి తిరిగి - విసిగి విసిగి గుడిసెకొచ్చాడు. కనకం లేదక్కడ. పోలీసు లున్నారు. అంతే పట్టుకు పోయారు జైలుకు.

ఏమిటో! గుడ్డిలోకం, కళ్ళులేవు న్యాయానికి. ఉంటే తనకే శిక్షెందుకు! ఒకటికాదు-రెండుకాదు. ఆరేళ్లు! ఇన్నేళ్ళూ కోపం దిగమింగి కళ్ళుకాయలు కాసేలా చూశాడు సమయంకోసం.

కోపంతోపాటు మనిషీ చేరాడు కల్లపల్లి. ఊరు నిదురలోవుంది. వింగిపైతందురువిమబ్బుమింగింది.

ఆ నిశ్శబ్ద నిశీధిలో మబ్బులు పరచిన నీడల్లో అసిరిగాడి అడుగులు తడబడుతున్నాయి.

వీధి తలుపు కిర్రుమంది. గుడ్డిదీపం ఫుప్పు మంది. ప్రతీనవూవిన మనసు బుసలుకొట్టింది.

చీకటి జీమూతంలాటి ఆ గదిలో బరువైన ఉచ్ఛ్వాస నిశ్వాసలు మినహా మరో సవ్వడిలేదు. కానివ్వాలి. త్వరగా కానివ్వాలి. రాత్రల్లా నిదుర లేదు. కాంతెడ్డిని కాటికిపంపి తాను హాయిగా నిదురపోవాలి.

ఎక్కడో ఊరకుక్కలు 'భొయ్యి' మన్న మొరుగు- కుక్కిమంచంపై మనిషి కదలిన సవ్వడి. కాలయాపనచేస్తే సమయం మించిపోతుందన్న ఆందోళన. మోసపోయిన మనసు పూవిన ప్రతిన. ఇన్నీ. ఇవన్నీకలిసి ఆ కాళరాత్రి కల్లపల్లిలో కత్తులై ఉస్సున దిగాయి కాంతెడ్డి గుండెల్లో.

"అమ్మా!" అన్న మూలుగు "ఆ!" అన్న అచ్చెరుపాటు- ఆ వెనుక వడివడిగా అడుగుల సవ్వడి - ప్రతిజ్ఞ నెరవేరలేదన్న నిట్టూర్పు - అన్యాయంగా ఎవరిగొంతో కోసామనే ఆందోళన- అన్నీ - ఇవన్నీ కలిసి కాంతెడ్డి కొంపనుండి దూరంగా సాగిపోయాయి.

కొంపలో కుక్కిమంచంమీద కూలబడ్డానే అసిరిగాడి ఆలోచన్లు అనేకవిధాల సాగాయి.—

ఎక్కడికి పోయాడు కాంతెడ్డి! ఎవరి గొంతులు కొయ్యడానికో! ఎవరిగోతులు తవ్వడానికో! మరైతే చచ్చిందెవరు? అదే - కోటమ్మ - కాంతెడ్డి పెళ్ళాం. వాడుచేసిన పాపం దీన్ని తినేసింది.

ఏమైనా తెల్లారుతూనే కాంతెడ్డి పని మొదట పూర్తిచేయాలి. నిర్ణయానికొచ్చిన అసిరిగాడు మగతగా కనులు మూసాడు.

తెల్లవారింది. తలుపులు టకటకలాడింది. "వేశొచ్చినట్టు ఈళ్ళకి అప్పుడే ఎలా తెలుసన్నా!" అనుకొని బద్ధకంగా ఒళ్ళువిరుచుకొని తలుపు తీసాడు అసిరిగాడు.

"ఆ!" అని అట్టే వుండిపోయాడు. చేతులకు బేడీలుపడ్డాయి. "తెలిసి చంపలేదయ్యా" అన్నాడు. అసిరిగాడిమాట విన లేదెవరూ. ఈసారి రెండార్లు - పన్నెండేళ్లు శిక్ష అన్నది కోర్టు.

★

## తెలిసినవిషయం తెలియనివివరం

# టైప్ రైటరు

"కావాలి! పిట్‌మెన్ షార్టుహాండు నేర్చుకోవాలనే కోరికవున్న యువతులు కావాలి! అటువంటి వారికి షార్టుహాండుతోపాటు ఒక విచిత్ర యంత్రంపై పనిచేయటానికి అవకాశం కల్పించబడుతుంది. యువతులు మంచి దేహపుష్టిగలవారు మాత్రమే కావాలి!" అనే ప్రకటనను 1880 సం॥లో న్యూయార్కు వై.డబ్ల్యు.సి.ఏ చేసినప్పుడు. "అది ఎటువంటి ఆశ్చర్యకరమైన యంత్రం!" అంటూ చాలామంది ఆశ్చర్యపోయారు.

మనకు యీనాడు సర్వ సాధారణమైన టైపు రైటరే ఆనాటి విచిత్ర యంత్రం. కిలిట్టన్, ష్యూల్, షోల్సుఅనేముగ్గురు1867వ సం॥లో ఒకయంత్రాన్ని నిర్మించారు. అయితే, అది చాలా పల్చని కాగితం మీదనే టైపు చేయటానికి సాధ్యపడేది. తరువాత 6 సం॥రాలకు సరైన టైపు రైటరు నిర్మించటం సాధ్యపడింది.

అనేక కారణాలవల్ల కిలిట్టన్, ష్యూల్ తప్పుకోవటంచేత షోల్సు ఒక్కడే దీనిపై పరిశోధన సాగించి టైపురైటరను దాన్ని సృష్టించాడు. ఇతడు చేస్తూవున్న కృషిని తెలుసుకొన్న జేమ్సు డెన్సిమోర్ అనే ఆయన అతడికి ఆర్థిక సహాయం చేయటానికి ముందుకు వచ్చాడు అంతటితో ఆయన ఊరుకోకుండా ఆ రోజులలో మందుగుండు సామగ్రిని తయారుచేయటంలో ప్రఖ్యాతిగాంచిన, రెమింగ్‌టన్. కంపెనీవారికి యీ టైపురైటరులోని యంత్రాన్నిగురించి తెలియజేస్తే వారు సిద్ధమౌతున్న టైపురైటర్లను తయారుచేయటానికి ముందుకు రావచ్చునని సలహాయిచ్చాడు. ఆయన యిచ్చిన సలహా ఫలించింది. రెమింగ్‌టన్ కంపెనీవారు తయారుచేసిన టైపురైటరు యంత్రం మొట్టమొదటిసారిగా 1874 సం॥ములో అమ్మకానికి వచ్చింది.

అయితే - ప్రారంభంలో వర్తకప్రపంచం నుండి దానికి అనుకొన్నంతమేరకు తగిన ప్రోత్సాహం రాలేదు.

'టైపురైటర్లను కొనగూడదు' అంటూ వర్తక సంస్థలలోని గుమాస్తాలు ఆందోళన సాగించారు. దానికి కారణం - అది తమ జీవితానికి ఎక్కడ మన్నుకొడుతుందేమోననే భయమే. రెమింగ్‌టన్ కంపెనీ టైపురైటర్లను మాత్రమే అమ్మలేదు. వాటితోబాటు టైపిస్టులనుగూడ జతచేర్చి పంపేవారు.

అక్షరాలను చూడకుండా టైపు చేయగలిగిన కీర్తి ఫ్రాంకు వరికోరిన్ అనే గుమస్తాకుచెందింది. అతడి యజమాని అతడితో ఒకనాడు సర్దాగా— "నీవు అక్షరాలను చూసి ఒకొక్కటిగా టైపు చేయటంలో గొప్పేముంది. నాకు తెలిసిన ఒకామెవుంది. ఆమె - రోడ్డువెంట పోతూవున్న వారిని కిటికీగుండా చూసి ఆనందిస్తూనే టైపు చేయగలదు." అన్నాడు. ఆ మాటలు ఫ్రాంకును ఎంతో ఆందోళన పర్చాయి. అకస్మాత్తుగా — పియానో వాయించే వారు చూసి వాయించరు. స్వరస్థానాలను (కీస్ను) మనస్సులో వుంచుకొని గదా వాయిస్తున్నారు! అదే పద్ధతిని టైపు రైటరు విషయంలో కూడ ఎందుకు అవలంభించగూడదు!" అతడికి తోచింది. ఆ ప్రకారమే ప్రయత్నం చేశాడు. అమోఘమైన విజయం లభించింది. అంతేగాదు- అతడు కనిపెట్టిన పద్ధతి మూలంగా టైపు రైటర్లు నిర్మించటం కూడ సులభతరం కావటంతోబాటు, వాటి అమ్మకం కూడ అధికతరమైంది.

ఈ అతిశయ యంత్రాన్ని కనిపెట్టినందుకు గాను అప్పట్లో షోల్సుకు లభించిన డబ్బు రూ. 60,000/లు మాత్రమే.

## సాక్షి

